01ATP20_01ATP20.qxd 20-11-2024 PM 10:44 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 21 నవంబర్ 2024 పేజీలు : 04


# పల్లెల్లో మొదలైన బెల్ట్ 'దందా'

- గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా వెలస్తున్న బెల్ట్‌షాపులు
- ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపులు
- పట్టించుకోని పోలీస్,ఎక్షైజ్ శాఖల పట్ల గ్రామాల్లో ప్రజల విమర్శల వెల్లువ




**తలుపుల,నవంబర్20,ప్రభాతవార్త:**
మద్యం దుకాణాల ద్వారా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే ఆ దుకాణానికి 5లక్షలు జరిమానా విదించబడుతుందని,రెండోసారి అదే తప్పు చేస్తే షాపు అనుమతులు రద్దు చేస్తామని స్వయానా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోలేదు.బెల్ట్ పెడితే బెల్ట్ తీస్తానని ముఖ్యమంత్రి చెబుతున్నా పట్టించుకోకుండా మద్యం షాపు యజమానులు బెల్ట్‌లకు మద్యం సరఫరా చేస్తూ మీకెంత కావాలంటే అంత సరుకు తీసుకెళ్ళండంటూ ప్రోత్స హిస్తు న్నారు.వీటి కోసం గ్రామాల్లో తీవ్రమైన పోటీ నెలకొంది.చాలామంది పోటీ పడటంతో మద్యం షాపు నిర్వా హకులకు వరంగా మారింది. ఎంత మందికైనా మందిస్తాం మీరు అమ్మండి అంటూ చెప్పడంతో ఒకో గ్రామంలో 4నుంచి 5బెల్ట్‌షాపులు వెలిసాయి.గ్రామాల్లో క్రూల్‌డ్రింక్స్, చికెన్ కబాబ్ సెంటర్లు ఉన్నయజమానులు మద్యం విక్రయిస్తే వాటితో పాటు వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ ,బీడీ,సిగరెట్, చికెన్ కబాబ్ వంటివి విక్రయించబడు తాయని, గ్రామాల్లో తీవ్రపోటి నెలకొంది.గ్రామాల్లో బెల్ట్‌షాపు కావాలంటే 50వేల నుంచి లక్ష వరకు వసూలు చేసే యోచనలో మద్యంషాపు యజమానులు న్నట్లు బెల్ట్ షాపు నిర్వహించే వారు చర్చించుకొంటు న్నట్లు సమాచారం. మద్యం షాపులో క్వార్టర్ బాటిల్ ధర రూ.150 ఉంటే అదే గ్రామాల్లోని బెల్ట్‌షాపుల్లో రూ170 నుంచి రూ.200రుపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు బహిరంగానే చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.గత ప్రభుత్వంలో బెల్ట్‌షాపులు ఉండేవి కావు,కానీ నేడు ప్రయివేటు మద్యం దుకాణాలు వచ్చిన తరువాత పుట్టగొడుగుల్లా వెలస్తున్నాయి. మందుబాబులకు మూడు పెగ్గులు ఆరు గ్లాసులుగా నడుస్తోంది.మండలానికి రెండు షాపులు టెండర్‌ను దక్కించుకొన్నాయి. ప్రయివేటు మద్యం దుకాణాలు ఏర్పడిన వెంటనే అంతే వేగంగా గ్రామాల్లో బెల్ట్‌షాపులు తెరుచుకున్నాయి.నిభందనల ప్రకారం బెల్ట్‌షాపులు నిర్వహించడం ప్రభుత్వ వ్యతిరేకం,దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు .గ్రామాల్లో పగలు రాత్రి అని తేడా లేకుండా మద్యం విక్రయాలు జరుతుండటంతో తమ బ్రతుకులు బజారున పడే అవకాశమున్నందున మహిళలు మండిపడుతున్నారు.జిల్లా అధికారులు జోక్యం చేసుకొని గ్రామాల్లో బెల్ట్‌షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని,లేదంటే రోడ్డెక్కుతామని ప్రజలు హెచ్చరిస్తున్నట్లు సమాచారం.మరి పోలీస్,ఎక్సైజ్‌శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుంటారో వేచి చూడాల్సిందే.

# అందరి చూపు ఆ స్థలంపైనే..!

- పెద్ద నాయకుల పేర్లు చెప్పి చిన్న నాయకుల పైరవీలు..! - కోట్ల విలువ చేసే భూమిపై ఆరా తీస్తున్న అన్ని పార్టీల నాయకులు


వివాదానికి కారణమవుతున్న స్థలం ఇదే..

**ధర్మవరం, నవంబర్ 20 ప్రభాతవార్త**
అధికారం అడ్డు ఉండాలే కాని అన్నింటిలోనూ పెత్తనాలు మాదే అన్న చందంగా వ్యవహరిస్తారు. కొందరు నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పంచన చేరి స్థానిక సమస్యలు పరిష్కరిస్తున్నట్లు కలరింగ్ ఇస్తూ ఉంటారు. అయితే రెడ్డిని పట్టొచ్చు రెడ్డి కింద తలారిని పట్టేకివీలు కాదన్న చందంగా ఈ ద్వితీయ శ్రేణి నాయకులు వ్యవహరిస్తుంటారు. పెద్ద నాయకుల పేర్లు చెప్పి పెత్తనాన్ని మావే అన్నట్టు అన్నింటిలోనూ తల దూరుస్తుంటారు ఈ ద్వితీయ శ్రేణి నాయకులు. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. సరిగ్గా ఇలాంటి ఘటనే శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం పట్టణంలో ప్రస్తుతం జరుగుతోంది. ధర్మవరం పట్టణం ఏర్పడిన ప్రారంభంలో ఆ స్థలం ఓ దేవుడి మాన్యం. అది కాలక్రమేనా ప్రభుత్వం కొనుగోలు చేసి పేదలు ఏర్పాటు చేసుకున్న సొసైటీలకు నివాస స్థలాల మంజూరు నిమిత్తం ప్రభుత్వమే దేవాదాయ శాఖ ద్వారా కొనుగోలు చేసి ఈ పేదల సొసైటీల సభ్యులకు రిజిస్ట్రేషన్ సైతం చేయించింది అప్పటి ప్రభుత్వం. పట్టణం అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఆ స్థలాలకు భారీగా విలువ పెరగడంతో వివాదాలు ప్రారంభమయ్యాయి. అంతేకాకుండా క ఒందరు ఆ స్థలాలు పొందిన సొసైటీల పెద్దలు రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై ఆ సొసైటీ స్థలాల్లో బినామీ పేర్లతో ప్లాట్లను సైతం అక్రమంగా పట్టాలు పొందినట్టు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇవే సొసైటీల్లో ఉన్న తమకు అన్యాయం జరిగిందని కొందరు బాధజతులు బయటకు వచ్చి అధికారుల వద్దకు, నాయకుల వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటే దీన్ని అవకాశంగా తీసుకొని కొందరు చోటా నాయకులు కూడా బాబుల పేర్లు చెప్పి బాధితులకు న్యాయం చేస్తామని పెద్దరికం పుచ్చుకొని బాధితుల తరపున మాట్లాడినట్టుగా పంచాయితీలు పెట్టి సొసైటీలో ఉన్న సభ్యులు, సొసైటీ నాయకులతో పైరవీలు చేసి భారీగా నగదు స్థలాలు వీరికి బహుమతిగా ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకొని ఆ నాయకులకు అవి అందగానే మిన్నకుండిపోయినట్టు బాధజతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కూటమి పార్టీలో ఓ పార్టీకి చెందిన ఓ చోట నాయకుడు బాధితులకు తాను అండగా ఉంటానంటూ పెద్దరికం బాధ్యత తీసుకొని ఏకంగా కొందరు నిర్మించుకున్న కట్టడాలనే జెసిబిలు పెట్టించి తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సంఘటన జరిగిన నేపథ్యంలో కొంత మంది నాయకులపై కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు అప్పట్లో తెలిపారు. అనంతరం కూటమిలో మరో పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఓ పెద్ద నాయకుడి పేరు చెప్పి కట్టడాలు తొలగించిన బాధితులకు తాము అండగా ఉన్నామని తిరిగి నిర్మాణాలు చేసుకోండని ఆ సొసైటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇందుకుగాను ఆ ద్వితీయ శ్రేణి నాయకులకు భారీగానే నగదు స్థలాలను నజరానాగా ఇచ్చినట్టు ఆ సొసైటీ సభ్యుల ద్వారానే వ్యక్తం అయిందని సొసైటీ సభ్యుల్లో ఓ వర్గం బహిరంగంగానే ఆరోపిస్తోంది. అయితే ఈ వ్యవహారం మొత్తం ఒక పార్టీకి చెందిన దిగువ శ్రేణి నాయకులు నిర్వహిస్తే, మరోపార్టీకి చెందిన దిగువ శ్రేణి నాయకులు ఇదే సొసైటీ స్థలంలో మిగిలిపోయిన 70 సెంట్ల స్థలం తమకు కావాలని మిగిలిన 70 సెంట్ల స్థలం తమకు సర్వే చేయించి ఇవ్వాలని మండల సర్వేయర్లు, లైసెన్సు సర్వేయర్లపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే అనుచరుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడిగా పిలవబడే ఓ నాయకుడు సైతం ఆ 70 సెంట్ల స్థలాన్ని తన పేరున చెందే విధంగా కొలతలు వేయిస్తే కావాల్సిన రొక్కం అందజేస్తానని సర్వేయర్లకు ఆఫర్ ఇచ్చినట్టుగా సమాచారం. తిక్కోడి పెళ్లిలో తిన్నోడు బుద్ధిమంతుడు అన్న చందంగా ఈ ద్వితీయ శ్రేణి నాయకుడు వివరిస్తుంటే బాధితులు మాత్రం తమకు న్యాయం చేసే వారు లేరని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా ఫైలు చేత పట్టుకుని తిరుగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ భూ సమస్యలపై విచారణ జరిపించి న్యాయం చేయాలని బాధితులు కోరుకుంటున్నారు. విలువైన భూమి బాధితులకు దక్కుతుందా లేదా వివాదాలు పరిష్కరించినట్టు నటించే నాయకులకు దక్కుతుందో వేచి చూడాలి.

# జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అడ్డగోలు నియామకాలు...!


జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇంకా విధులు నిర్వర్తిస్తున్న ఏపీవో నాగరాజు, ఏఎస్‌వో ఓబుళరెడ్డి

- ఏపీవో పోస్టుకు ఎస్జీటీలు అర్హులు కానీ ఆ పోస్టులో కొనసాగుతున్నది స్కూల్ అసిస్టెంట్
- ఏఎస్‌వో పోస్టుకు కూడా దరఖాస్తు చేయని స్కూల్ అసిస్టెంట్ కొనసాగింపు
- వారిద్దరికీ మూడేళ్ల సర్వీసు పూర్తి అయినా కూడా కొనసాగుతున్న వైనం
- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణం
- తాజాగా ఏఎస్‌వో, ఏపీవో పోస్టులకు పోటీ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త**
ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలనే చెప్పే జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా కార్యాలయంలోనే అడ్డగోలుగా నియామకాలు చేపట్టారు. ఏపీవో పోస్టుకు ఎస్జీటీలు అర్హులు. కానీ ఆ పోస్టులో స్కూల్ అసిస్టెంట్‌ను ఎంపిక చేసి కొనసాగిస్తుండటం విశేషం. ఏఎస్‌వో పోస్టుకు ఎలాంటి దరఖాస్తు చేయని, కనీసం కంప్యూటర్ పరిజ్ఞానం లేని స్కూల్ అసిస్టెంట్‌ను కొనసాగిస్తుండటం గమనార్హం.

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏఎస్‌వో, ఏపీవో పోస్టులున్నాయి. అందులో ఏఎస్‌వో పోస్టుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు అర్హులు. అలాగే ఏపీవో పోస్టుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులు అర్హులు. కానీ దాదాపు గత మూడేళ్ల క్రితం సమగ్రశిక్షలో డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ నాగరాజును జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏపీవోగా నియామించారు. అలాగే దాదాపు రెండేళ్ల శ్రీ సత్యసాయి జిల్లాలో ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఓబుళరెడ్డిని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏఎస్‌వోగా నియామించారు. ఈయన ఆ పోస్టుకు ఎలాంటి దరఖాస్తు చేసుకోలేదు. పైగా కనీస కంప్యూటర్ పరిజ్ఞానం కూడా లేదు. ఈ రెండు పోస్టులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగానే జరిగాయి. ప్రస్తుతానికి వారిద్దరూ మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నారు. తాజాగా రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు కూడా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఎస్‌వో, ఏపీవోలు ఎన్ని ఏళ్లుగా పనిచేస్తున్నారో అన్న వివరాలను తెప్పించుకున్నారు. అదే విధంగా గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పలు పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వుందని గమనించి, సబ్జెక్టు ఉపాధ్యాయులను ఏపీవోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎందుకు పెట్టుకున్నారని, తనకు టీ, కాఫీలు, టిఫెన్లు ఇచ్చేకి సబ్జెక్టు ఉపాధ్యాయులు అవసరమా? అని అప్పటి ఎఫ్ఏసీ డీఈవో నాగరాజును ప్రశ్నించారు. అయినా కూడా అతన్ని పాఠశాలలకు పంపించకుండా నేటికీ ఏపీవోగానే కొనసాగిస్తుండటం గమనార్హం. అతను ఎంఈవోలు, హైస్కూల్ హెచ్ఎంలు, టీచర్లు, సిఆర్‌పిలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, సమగ్రశిక్ష కార్యాలయం ఉద్యోగుల పట్ల కూడా దురుసుగా ప్రవరి ్తంచినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పనిచేస్తున్న ఏఎస్‌వో, ఏపీవోలను వెంటనే రిలీవ్ చేసి పాఠశాలలకు పంపించాలని, వారి స్థానంలో కొత్త వారిని నియామించుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియను మంగళవారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కానీ ఇంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ ఏఎస్‌వో, ఏపీవోలను

మిగతా 4లో...

# పిఎం ఆవాస్ యోజన పథకం అమలులో ప్రథమ స్థానానికి కృషి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


జిల్లా కలెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 20 ప్రభాతవార్త**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం మేరకు గృహ నిర్మాణంలో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో వుండేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. మండలంలోని జక్కలచెరువు గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులు బొలికొండ, సురేష్‌బాబు, వీరారెడ్డి, తదితరుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణదారులకు గృహ నిర్మాణశాఖ ఉపాధి హామీ పథకం అమలు అధికారులు చేయూత ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మరూరు జయరాం కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, గుంతకల్లు ఆర్డీఒ శ్రీనివాసులు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, తహశీల్దార్ ఓబులేసు, ఎంపిపి విశాలాక్షి, ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, హౌసింగ్ ఇఇ మధుసూదన్‌రెడ్డి, ఏఇ సూర్యనారాయణ, ఎంపిటిసి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం సబ్‌రిజిష్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హాల్‌చల్

మామూళ్ల అధికారులు నిద్రపోతున్నారని ప్రజలు ఆరోపణ.
డాక్కుమెంట్ రైటర్‌లే హావా చెలాయిస్తూ ప్రజల నుండి అధికంగా రిజిష్టేషన్ కోసం డబ్బులు వసూలు.


కార్యాలయంలోకి వెళుతున్న ప్రైవేటు వ్యక్తులు

**రాయదుర్గం, నవంబర్ 20 ప్రభాతవార్త:**
పట్టణంలోని సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్టర్ ప్రక్రియలో భాగంగా ప్రైవేట్ వ్యక్తులు హావా జోఉగా కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ చేసుకునే వ్యక్తులు స్వయంగా ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం ఆన్లైన్ ద్వారా పబ్లిక్ డేటా ఎంట్రి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతించింది. అయితే రాయదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్‌లే హావా చెలాయిస్తూ సామాన్య ప్రజల నుండి అధికంగా రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పబ్లిక్ డేటా ఎంట్రి పై ఎటువంటి అవగాహన కల్పించకుండా గతంలో ఉన్న డాక్యుమెంట్(మధ్య దళారుల) సహకారంతో స్థానిక సబ్ రిజిస్టర్ ధనార్జనే ధ్యేయంగా ప్రజాధనాన్ని సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇందుకు ముఖ్యకారణం కొత్త డాక్యుమెంట్ రైటర్లను రానీయకుండా, పాత డాక్యుమెంట్ రైటర్లతో రిజిస్ట్రేషన్ చేయిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నరన్న ఆరోపణలు లేకపోలేదు. దీనిపై ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కారణం ఏమైనా అధికారులు మామూలు మత్తులో వీరంతా నిద్రపోతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జాకీ పరిశ్రమను మళ్లీ తీసుకురండి

- అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- ప్రకాష్‌రెడ్డి సోదరులు 15 కోట్ల కోసం జాకీని వెళ్లగొట్టారు
- 10 వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమను మళ్లీ తీసుకురావాలి
- అసెంబ్లీలో రాప్తాడు ప్రజల వాణిని వినిపించిన పరిటాల సునీత
- పరిటాల శ్రీరామ్‌తో కలిసి మంత్రులకు వినతిపత్రం అందజేసిన పరిటాల సునీత


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాలసునీత, శ్రీరామ్‌లు

**రాప్తాడు, నవంబర్ 20 ప్రభాతవార్త**
రాప్తాడు నియోజకవర్గ ప్రజల వాణిని మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో వినిపించారు. బుధవారం అసెంబ్లీలో జాకీ పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిన అంశం గురించి ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కృషి వలన జాకీ సంస్థ రాప్తాడు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. 2017లో పరిశ్రమ ఏర్పాటు కోసం 27 ఎకరాలను, ఏపిఐఐసి ద్వారా ఉత్తర్వులు ఇచ్చిట్లు గుర్తు చేశారు. 129 కోట్లుపెట్టుబడి పెట్టి ఏటా 32.4 మిలియన్ల దుస్తులను తయారు చేసి పరిశ్రమ పనులు కూడా 2018లో ప్రారంభించారన్నారు. కాంపైండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి మిషనరీలను కూడా తీసుకొచ్చిన సమయంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అతని సోదరులు పరిశ్రమ యాజమాన్యం నుంచి 15 కోట్లు డిమాండ్ చేశారన్నారు. దీంతో పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిందన్నారు. ఈ పరిశ్రమ వలన సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగా 4వేల మ ందికి పరోక్షంగా మొత్తం 10వేల మంది ఉపాధి కల్పించే అవకాశాన్ని కోల్పోయామన్నారు. జాకీ పరిశ్రమ మళ్లీ ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీతోపాటు సిపిఐ నాయకులు కూడా ఛలో జాకీ పరిశ్రమ కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. పోలీసులు చేత అక్రమంగా అరెస్టులు చేయించారన్నారు. ప్రకాష్‌రెడ్డి ప్రోద్బలంతో 40 మంది టిడిపి, సీపిఐ నానయకులపై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. ఇందులో నాతోపాటు పరిటాల శ్రీరామ్, సిపిఐ రామకృష్ణలు కూడా ఉన్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆ రోజు ఎన్ని ప్రయత్నాలు చేసినా జాకీని తిరిగి తీసుకొచ్చే ప్రయత ్నం చేయకపోగా, వేరే గార్మెంట్స్ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. కానీ నేటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా రాని కారణంగా వృథాగా ఉన్నాయన్నారు. అందుకే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో గతంలో ఇచ్చిన ప్రోత్సా హకాలు కొనసాగిస్తూ జాకీ పరిశ్రమ తిరిగి వచ్చేలా చూడాలన్నారు. ప్రస్తుతం రాప్తాడు సమీపంలో విలువైన భూములు అందుబాటులో ఉన్నాయని ఆ స్థానంలో జాకీ పరిశ్రమ వస్తే 10వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు.

జాకీ పరిశ్రమ రాని పక్షంలో మరేవైనా ఇలాంటి పరిశ్రమలే తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సభ అనంతరం స్పీకర్ చాంబర్‌లో పరిటాల శ్రీరామ్‌తో కలిసి భారీ, చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రులు టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లకు జాకీ పరిశ్రమను తిరిగి రప్పించాలని పరిటాల సునీత వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రులు స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్లి పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం

- పారిశుద్ధ్య నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు


తిలక్‌నగర్‌లోని ఓ ప్రాంతంలో నెలకొన్న దుస్థితి

**గుంతకల్లు, నవంబర్ 20 ప్రభాతవార్త**
పట్టణంలోని పారిశుద్ధ్యం పడకేసింది. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు వార్డుల కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. 37వార్డులకు గాను ఔట్‌సోర్సింగ్ కార్మికుల మినహా 90 మంది శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో కూడా చాలా మంది ఇతరులతో పనిచేయిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వున్నాయి. అంతేకాకుండా పనిచేస్తున్న కార్మికులకు కూడా అధికారులు సరైన వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారే చెప్పాలి. దీంతో తమకు అవసరమైన పనిముట్లు ఇవ్వడంలేదని ఏకంగా మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నాకు దిగిన సందర్భాలే ఇందుకు నిదర్శనం. ఇదిలా వుండగా కమీషనర్ ప్రతిరోజు ఉదయం ప్రధానవార్డుల్లో తూతూమంత్రంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారే తప్పా శివారుకాలనీలవైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పట్టణ శివారుకాలనీలైన శ్రీలంకకాలనీ, మైనార్టీకాలనీ, బాబుజగ్జీవన్‌రామ్‌నగర్, పక్కీరప్ప కాలనీ, దోనిముక్కల ప్రాంతంలోని ఇందిరమ్మకాలనీల ప్రజలు కనీసం మౌళిక వసతులకు కూడా నోచుకోవడంలేదు. ఈ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఈ రెండు మూడు నెలలకు ఒకసారి కూడా పనులు చేయడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు పన్నుల వసూలు మీద వున్న శ్రద్ధ పారిశుద్ధ్యంపై లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. దీంతో పారిశుద్ధ్యం అటకెక్కి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పట్టణ విస్తీర్ణం దృష్ట్యా మున్సిపాలిటీలో ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పనిచేయాల్సి వుంది. ఇప్పటికి ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వుండగా అనారోగ్యం కారణాలరీత్యా ఒకరు దీర్ఘకాలికంగా సెలవుపై వెళ్లడంతో మరొకరికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పచెప్పారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఒక్క అధికారికి కూడా పూర్తిస్థాయి బాధ్యతలు ఇవ్వలేదని సమాచారం. దీంతో అధికారి ఏమి చేయాలో పాలుపోక మిన్నకుండిపోయినట్లు తెలుస్తోంది. అధికారుల తీరుతో పారిశుద్ధ్య పనులు లోపించి ప్రజలు అవస్తలు పడుతున్నారు. అసలే శీతాకాలం కావడంతో దోమల బెడద అధికంగా వుంటుంది. వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని ఇప్పటికైనా అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా వుంది.




02ATP27_02ATP27.qxd 20-11-2024 PM 10:33 Page 1



# న్యాయవాదుల నిరసన

**హిందూపురం టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త..**



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల న్యాయస్థాలను అమరావతికి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు కోర్టుల తరలింపును వ్యతిరేకిస్తూ మూడు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు ఉన్న న్యాయస్థానాలను అమరావతికి తరలించే చర్యలు తీసుకోవడం శోచనీయమని గత ప్రభుత్వం కర్నూలు న్యాయ రాజధానిగా ప్రకటించింది సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమరావతికి తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివ

## సన్మానించిన పురం వైసిపి నాయకులు

**హిందూపురం టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త..**



శివను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

వైఎస్ఆర్సిపి కురుబ సంఘం విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్ శివను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు బుధవారం హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకుడు వేణు రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు శివను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి అని అన్నారు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మా ప్రాంత నాయకులను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి ఉషశ్రీలకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం శివ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కురుభ కులస్తులలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చేందుకు అన్ని విధాల కష్టపడతానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆరోగ్యంపై అవగాహన

**హిందూపురం టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త..**



పిల్లలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న ఈశ్వర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం చిన్నపిల్లల వైద్యుడు కేశవులు విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు 18వ సంకల్ప్ సంపూర్ణ స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులుమాట్లాడుతూ విద్యార్థులు ఇంటిఆహారం మాత్రమే తీసుకోవాలని బయట ఆహారాలు తినకూడదని రోజు వ్యాయామంతో పాటు మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రామచంద్రరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రబి 2024-25 వేరుశనగ పంపిణీ

**బ్రహ్మసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త**



వేరుశనగ విత్తన కాయలను అందజేస్తున్న అధికారులు

మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో సర్పంచు వనితమల్లి ఆధ్వర్యంలో రవిపంట కాలానికి సంబంధించిన విత్తన వేరుశనగను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్మద్దిలేటి మాట్లాడుతూ.. భూసార పరీక్ష ఫలితాల్లో ఉండే లవణాల లభ్యత, పోషకాలతోపాటు, సూక్ష్మ పోషకాలు వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశ్యారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. వేరుశనగ విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ సరిత కార్యదర్శి అనిత అగ్రికల్చర్ అసిస్టెంట్ ముజాహిద్ మాజీ ఎంపిటిసి కారేగౌడ్ డీలర్ నల్లమల్ల, చెన్నమల్ల ఇన్చార్జ్ 1ఓబులేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, నరసింహులు దండు తిప్పేస్వామి జెసిబి ఎర్రిస్వామి, వార్డ్ మెంబర్ లక్ష్మన్న వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారి ఆధ్వర్యంలో యంయన్ఆర్జియస్ అధికారులకు రివ్యూ మీటింగ్

**బ్రహ్మసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న యంయస్ఆర్జియస్ అధికారులు

మండల కేంద్రం లోని, మండల పరిషత్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్, నోడల్ అధికారి సలీం బాషా ఆధ్వర్యంలో ఉపాధిహామీ అధికారులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి సలీం భాషా అధికారులకు సూచిస్తూ మండల పరిధిలోని గ్రామాలలో ఫారంపాండ్లు, సొప్పిట్లు, క్యాటిల్ షెడ్లు త్వరితగతిన నిర్మాణం చేపట్టే విధంగా లబ్దిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సలీం బాషా, ఏపిడి రమేష్నాయక్, ఎంపిడిఓ నందకిషోర్, ఏపిఓ పందరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

# 23న రక్తదాన శిబిరం

**లేపాక్షి, నవంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకుని ఈ నెల 23వతేదీ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల సత్యసాయి భజన కమిటీ అధ్యక్షులు రాఘవేంద్రభట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరు అందించే రక్తం మరొకరికి ప్రాణాన్ని రక్షిస్తుందన్నారు. రక్తదానం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా వుండవచ్చని ఆయన పేర్కొన్నారు.

# రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలపై 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



జీపు జాతలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు.

పట్టణంలో స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ సర్కిల్ వద్ద జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జీపు యాత్రో ప్రజలను చైతన్య పరచడానికి నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్కొన్నారు. పట్టణంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారం చేపట్టిన తరువాత ఆనాడు రైతులు డిల్లీలో జరిగిన ఉద్యమంలో ఎందరో ప్రణాలు విడిచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. అప్పుడు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అలాగే కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఈ నెల 26న కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు అందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రైతుల సమస్యలపై రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని, వ్యవసాయ మోటర్లకు గృహ వినియోగానికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఆపాలని, రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ సమసనయల పరిస్కారానికై కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, ప్రతి ఒక్క కార్మికుడు, ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, శ్రీరామిరెడ్డి యూనియన్ జిల్లా ట్రేజరర్ వన్నూరుస్వామి, అంగన్వాడీ యూనియన్ జిల్ల ఉపాధ్యక్షురాలు పాతక్క, సిఐటియు నాయుకలు రంగనాథ్, రఘు, నరేష్, హనుమంతరెడ్డి, నాగరాజు, శివ, నట్రాజ్, ప్రకాష్, వన్నూరుస్వామి, డివైఎఫ్ నాయకులు శోము, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల ఆనందోత్సహాల నడుమ ఉన్నం ఉదయ్‌భాస్కర్ చౌదరి పుట్టిన రోజు వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం కేంద్రంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉదయ్‌బాస్కర్ చౌదరి పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని ఉన్నం క్యాంప్ కార్యాలయంలలో అభిమానులు, ఆనందోత్సావాల నడుమ బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఉదయ్‌బాస్కర్ చౌదరికి పూలమాలలు వేసి శాల్వాలు కప్పి కేక్‌కట్‌చేసి ఎంతో ఆప్యాయంగా తనకు ప్రేమతో కేక్‌ను తినిపించి పుట్టి రోజు వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ పుట్టిన రోజు వేడుకల్లో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గరుడాపురం సర్పంచ్ లక్ష్మన్న, మాజీ స్టోర్ డీలర్ రాయపాటి రామాంజినేయులు, కొత్తపల్లి శ్రీరాములు, కరిడిపల్లి రంగప్ప, ఐదుకల్లు బాస్కర్, మాగం ఈరన్న చౌదరి, పాలబండ్ల రామన్నచౌదరి, కొల్లిసత్య చౌదరి, అర్కో రాజు, బేల్దారి రామాంజినేయులు, కుందుర్పి మాజీ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పై భయము వద్దూ అవగాహన పెంచుకుందాము..

**రాయదుర్గం, నవంబర్ 20 ప్రభాతవార్త:**



అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి నాగేంద్ర ప్రసాద్

డెంగ్యూ వ్యాధి అంటేనే భయపడాల్సిన అవసరం లేదని కేవలము కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల డెంగ్యూ నుండి రక్షణ పొందవచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. రాయదుర్గం అర్బన్‌పరిధిలోని 7వ సచివాలయం 11వ వార్డు పరిధిలో ని ప్రజలకు స్వచ్ఛ రాయదుర్గం - స్వస్థ్య రాయదుర్గం లోభాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వవారు మాట్లాడుతూ రక్తకణాలు తగ్గిపోతేనే డెంగ్యూ కాదని వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాల లో కూడా రక్త కణాలు తగ్గిపోవచ్చని కావున అది ఏ రకము జ్వరమో నిర్ధారించుకోవాలని, అన్నిరకాల రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే అత్యంత ఖరీదైన ఎలీసా పరీక్షల ద్వారా డెంగ్యూ నిర్ధారణ జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వారానికి ఒకసారి డ్రై డే పాటించడం వల్ల దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కర్యక్రమంలో హెల్త్ సెక్రెటరీ ప్రమాళ మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణానికి అనుకూలంగా అండర్ పాస్ నిర్మించాలి...

**డి.హిరేహాళ్, నవంబర్ 20 ప్రభాతర్త:**



బళ్ళారి ఎంపీ తుకారాంకు వినతి పత్రం ఇస్తున్న తేదేపా నాయకులు..

ప్రయాణానికి అనుకూలంగా లైట్ వెహికల్ అండర్ పాస్ నిర్మించాలని బళ్ళారి జిల్లా ఎంపీ తుకారాంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైశ్య సంఘం డైరెక్టర్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజు తేదేపా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం డి. హిరేహాళ్ మండలం కేంద్రం నుండి ఆయన తేదేఎపా నాయకులు నిలప్ప, కనిగిరి వన్నూరుస్వామీ, ఫోటో శ్రీనివాసులు తదితరులతో కలిసి ఎంపీ స్వగ్రామం బళ్ళారి జిల్లా సండూరు కు తరలివెళ్ళి ప్లై ఓవర్ ఎత్తు వెడల్పు పెంచి లైట్ వెహికల్ అండర్ పాస్ నిర్మించేలా ఎన్ హెచ్ ఎ అధికారులతో చర్చించాలని వారు ఈ సందర్భంగా ఎంపీని కోరారు. లైట్ వెహికల్ అండర్ పాస్ సమస్య పరిష్కరించాలని కోరుతూ ఎంపాకి వినతి పత్రం అందజేసి సన్మానించారు.

# రైలు నుండి పడి వ్యక్తి మృతి

**గుత్తి, నవంబర్ 20 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే జంక్షన్ సమీపంలో బుధవారం రైలు నుండి ప్రమాదవశాత్తు గుర్తుతెలియని ప్రయాణికుడు (30) జారిపడి మృతి చెందాడు. ఇతను ఏ ప్రాంతానికి వాడో తెలియరాలేదు. సంఘటనా స్థలాన్ని రైల్వే ఎస్ఐ నాగప్ప పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

# కేటిఎస్ లో డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్..

**రాయదుర్గం రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:**




సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ సోమశేఖర్

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ రఘురామమూర్తి వాద్యార్థిని వాద్యిర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మాదకద్రవ్యాలు తీసుకోవడం జీవితాన్ని నాశనం చేసుకోవడమే అన్న సత్యాన్ని యువత అయిన మీరందరూ గుర్తుపెట్టుకోవాలని ఎవరైన మత్తు పదార్థాల సేవనానికి అలవాటు పడితే అలాంటి వారిని నా దృష్టికి గాని డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నోడల్ ఆఫీసర్ దృష్టికి గాని తీసుకురావాలని వారికి ప్రోత్సాహ బహుమతులు కూడా ఇస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు తదితర అధ్యాపకులు సభనని ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన అందరి బాధ్యత అని, మంచి కంటే చెడు తొందరగా వ్యాపిస్తుందని కొన్ని కళాశాలల్లో డ్రగ్స్ కేసులు నమోదు అవుతూ ఉండడం బాధాకరమన్నారు. ముఖ్య అథిది ఎక్సైజ్ సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ కళాశాలలో అబ్బాయిలు కంటే అమ్మాయిలు అధిక సంఖ్యలో ఎండడం ఈ మారుమూల ప్రాంతంలో ఒక మంచి పరిణామంగా భావిస్తున్నానని, సమాజంలో అమ్మాయిల పాత్ర చాలా పెద్దదన్నారు. మంచి లక్ష్యం వైపు మనసు పెడితే మత్తుపదార్థాలు అలవాటు కాకుండా ఉంటాయని మద్యం అక్రమ రవాణా, గంజాయి రవాణా విషయాల పట్ల విద్యార్థులు జాగురూకులై ఉండాలని కేసుల బారిన పడితే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. లక్ష్మీనారాయణ, మల్లికార్జున, ఎన్సిసి సి.టీ.ఓ జక్కల కిరణ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవుల జాతర కార్యక్రమం

**కుందుర్పి, నవంబర్ 20 ప్రభాతవార్త**



డిఎన్ మూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలో బోదపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్న ఆవుల జాతర కళ్యాణదుర్గం నియోజకవర్గం బోధపల్లి గ్రామస్తులు ఆవుల జాతర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డిఎన్ మూర్తి, బోధపల్లి టిడిపి పార్టీ నాయకులు డిఎన్‌మూర్తికి పూలమాల వేసిమర్యాద పూర్వకంగా పలకరించి పూలమాలలు వేశారు.

# వాతావరణ భీమాను సద్వినియోగం చేసుకోండి

**బెలుగుప్ప, నవంబర్ 20 ప్రభాతవార్త**



మండల వ్యవసాయ అధికారి పృథ్యుసాగర్

మండల కేంద్రంలో మండల వ్యవసాయ కార్యాలయంలో అధికారి పృథ్యుసాగర్ పంటల వాతావరణ భీమాను సద్వినియోగం చేసుకోవాలని పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు. రబి 2024 సంవత్సరంలో వేసిన పంటలు పప్పుశనగ, జొన్న, మొక్కజొన్న, వరి పంట, వేరుశనగ పంటలకు ఎకరాకు ప్రీమియం 1.5 శాతం చెల్లించాలని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రీమియంను మీ సేవా కేంద్రాలలో చెల్లించాలని పప్పుశనగకు ఒక ఎకరానికి 450 రూపాయలు, వరి పంటకు 630 రూపాయలు, జొన్నకు 315, మొక్కజొన్నకు 525, వేరుశనగకు 480లు చెల్లించాలని తెలిపారు. ఈ రోజు నుంచి డిసెంబర్ 15వరకు వరి పంటకు మాత్రమే డిసెంబర్ 31 వరకు ఆఖరు తేది ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కర్ణాటక మద్యం పట్టివేత

**కంబదూరు, నవంబర్ 20 ప్రభాతవార్త**



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓబుగానిపల్లి చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సిఐలు అన్నపూర్ణ, సునీల్‌కుమార్ బుధవారం మీడియాకు తెలిపారు. నింధితుల వద్ద నుంచి 864 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ దారుల్లో కర్ణాటక మద్యం తరలిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని వారిపై కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**బెలుగుప్ప, నవంబర్ 20 ప్రభాతవార్త**



బహుమతులు అందజేస్తున్న విశ్రాంతి ఉపాధ్యాయులు

మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి విశ్రాంతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్.నాగరాజు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**కంబదూరు, నవంబర్ 20 ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు గ్రంధాలయం ఆవరణలో నిర్వహిస్తున్న గ్రంధాలయం వారోత్సవాలు బుధవారంతో ముగించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఈశ్వరప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాలెప్ప, శాంతమ్మ, వనిత, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీతకు ఘనసన్మానం

**లేపాక్షి, నవంబర్ 20 ప్రభాతవార్త**



డాక్టర్ శోభారాణిని సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని పులమతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణికి వృక్షశాస్త్రంలో డాక్టరేట్ లభించింది. దీంతో బుధవారం ఎంఇఒ నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు డాక్టర్ శోభారాణిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు పట్టుదలతో పిహెచ్‌డి పట్టాను పొందడం అభినందనీయమన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఉన్నత చదువుల కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నవంబర్ నెలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు రాజేశ్వరిని కూడా ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**లేపాక్షి, నవంబర్ 20 ప్రభాతవార్త**



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

ప్రతి విద్యార్థినగ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని గ్రంథాలయ అధికారి జయసింహ తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఉర్దూ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్‌రఫీక్, ఉపాధ్యాయులు ప్రభాకర్, ఈశ్వరమ్మ, సరస్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**చిలమత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త**



విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం సరస్వతీ నిలయమని, దేవాలయమని నిత్యం మనం గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవాలన్నారు. అదేవిధంగా తెలుగుపండిట్ రత్నమయ్య మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండే గ్రంథాలయాలకు వస్తూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, గ్రంథాలయ సిబ్బంది శివగంగాధర్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# చిలమత్తూరు పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిని

**చిలమత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త**



వైద్యసిబ్బందితో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి

చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణం, కాన్పుల గది, లేబరేటరీ, మందులు నిల్వ చేయుగదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై ప్రతిరోజు 3 పర్యాయాలు ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని, అన్ని రికార్డులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులో వుండి వైద్యసేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తేజస్విని, సిహెచ్ఓ జయచంద్రకుమార్, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లై ఓవర్ సామర్థ్యం పెంచాలి

**డి.హీరేహాళ్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



ప్లై ఓవర్ విషయమై మాట్లాత్ను కోరి మల్లికార్జున

జాతీయ రహదారి అతారిటి అధికారులు ప్రజలు, ప్రయాణికులకు అవసరమున్న ప్రాంతంలో వాహనాల అండర్పాస్ ప్లై ఓవర్ పొడవు ఎత్తు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.హీరేహాళ్ మండల ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కోరి మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో బళ్లారి-బెంగళూరు వెళ్లే జాతీయ రహదారి పక్కన తన దుకాణంలో వార్త విలేఖరితో మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన అధికారులు ప్రజలకు మరిన్ని సమస్యలు సృష్టికి శ్రీకారం చుట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే బళ్లారి నఉండి డి.హీరేహాళ్ మీదుగా బెంగళూరు వెళ్లే 457జాతీయ రహదారిపై డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఎన్‌హెచ్ఏ సంస్థ ఆదేశాల మేరకు ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ సంస్థ ప్లై ఓవర్ నిర్మాణం పనులకు ఉపక్రమించిందని ఆయన తెలిపారు. వాహనాల అండర్ పాస్ ప్లై ఓవర్ పరిమాణం కుదించినట్లయితే మండల ప్రజలు ప్రయాణికులతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతాలైన విఠలాపుర, సొండూరు, దిక్కలదిన్ను, గంగులాపురం, దరోజి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులతో పాటు ప్రమాదాలకు గురయ్యే సంఘటనలు చోటు చేసుకుంటారని ఆయన చెప్పారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి నిర్మాణ నిర్వాహకులకు 80అడుగుల ఎత్తు, వెడల్పు సామర్థ్యంతో వాహనాల అండర్ పాస్ ప్లై ఓవర్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయడం వల్ల లగేజీ చేరవేసే రవాణా వాహనాలు, కర్ణాటక ప్రాంతానికి వెళ్లే బస్సులు, సిమెంటు, ఐరన్ తదితర వస్తువులు, సరుకులను చేరవేసి లారీలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వ్యాపారస్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రయాణికులు, ప్రజల అభిప్రాయం మేరకు మండల కేంద్రంలో ప్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టేలా స్థానిక అధికారులు తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆయన తెలిపారు. కాదు కూడదు లేదు మేము తక్కువ పరిమాణంలోనే ప్లై ఓవర్ పనులు చేపడతామని కాంట్రాక్టర్ మొండికేస్తే ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు తదితరులతో కలిసి రోడ్డుపనులు అడ్డంగించి ధర్నా చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ఐఎఫ్‌టియు నుంచి మున్సిపల్ కార్మికులు ఎఐటియుసిలోకి చేరిక

- ముద్దలాపురం ఫిల్టరేషన్ ప్లాంట్ కార్మికులకు టిఎలు పెంచాలి

అనంతపురం, నవంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో



ఎఐటియుసిలో చేరుతున్న మున్సిపల్ కార్మికులు

ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కార్మిక సమస్యలపై నిర్వహిస్తున్న పోరాటాలు చూసి ఐఎఫ్‌టియులో నుంచి ఎఐటియుసిలో చేరడం జరిగింది. బుధవారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, ఎఐటియుసి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, ఎఐటియుసిలో చేరుతున్న కార్మికులకు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. ఎఐటియుసి అనుబంధ ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న పోరాటాలు చూసి కార్మికులు ఎఐటియుసిలో చేరుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. నగరానికి సుదూరప్రాంతంలో ఉన్న ముద్దలాపురం ఫిల్టరేషన్‌ప్లాంట్‌లో రాత్రిపగలు అని తేడా లేకుండా కష్టపడుతూ నగర ప్రజలకు తాగు నీటిని అందిస్తున్నారన్నారు. ముద్దలాపురంకు రావడానికి పోవడానికి ఇస్తున్న ట్రావెలింగ్ అలవెన్స్‌లు కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. టిఎలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిలు నాగరాజు, వేణుగోపాల్, సవిత, సభ్యులు కుళ్లాయిరెడ్డి, నారాయణస్వామి, గిరి ఎఐటియుసి చేరిన వారు రాజు, వెంకటరమణ, భాస్కర్, ఇర్ఫాన్, వీరాంజినేయులు, లక్ష్మినారాయణ, పెద్దన్న, సురేష్ తదితరలు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- సిపిఎం పార్టీ నేతలు



మాట్లాడుతున్న సిపిఎం నేతలు

రాప్తాడు, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహించారు. నవంబర్ 26న అనంతపురం కలెక్టర్ ఆఫీస్ ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని గనేనాయక్ భవన్‌లో మంగళశారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కేంద్రం మోదీ ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. కార్పోరేట్ కంపెనీలకు లాభాలకు కట్టబెట్టేందుకు రైతాంగ కార్మికుల ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. గత పది ఏళ్ల కాలంలో మోదీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు 14.65 లక్షల కోట్లు మాఫీ చేశారని ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతాంగానికి ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని చెప్పారు. కార్మిక కర్షక ఐక్యమత్యంతో ఈనెల 26 రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ ఛలో క లెక్టరేట్ మహా ధర్నాను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిఐటియు నాగేంద్రకుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మండలం ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతులయ్య, సిఐటియు రాప్తాడు అమాలి మధు, శేషు, అజయ్, భాస్కర్, ప్రజా నాట్యమండలి శ్రీనివాసులు, పుల్లన్న పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- ఎంఈఓ-2 సత్యనారాయణ



విద్యార్థినీ విద్యార్థులతో ఎంఈఓ-2 సత్యనారాయణ

పామిడి, నవంబర్ 20 ప్రభాతవార్త

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలోని పుస్తకాలు చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ-2 సత్యనారా యణ పిలుపునిచ్చారు. స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 14న ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ-2 సత్యనారాయణ మాట్లాడుతూ.. చదువే భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పాటునందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇదిలా ఉండగా గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి ఎంఈఓ-2 సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి, మోడల్, టిసి, జడ్పిహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాసుల ునాయుడు, రాజీవ్, రాంకుమార్, అనురాధ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్యం మొబైల్‌కి బలి కారాదు



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హిందూపురం మండలం చెర్లోపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఏపిమోడల్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ రవినాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప పాల్గొని తల్లిదండ్రులు ప్రతి సెకండ్ మొబైల్‌లో గడుపుతూ పిల్లల కోసం సమయాన్ని వెచ్చించకపోవడం బాధగా ఉందని తల్లిదండ్రుల బాటలోనే పిల్లలు కూడా నడుస్తూ తన చదువుని ఆదమరిచి మొబైల్ జీవితాన్ని గడుపుతున్నారన్నారు. బాలల సంరక్షణ కోసం పని చేసే వ్యవస్థ సేవలు పిల్లలు ఉపయోగించు కోవాలని కౌన్సిలర్ శివలత ఔట్ రీచ్ వర్కర్ ప్రసన్న తెలిపారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకి బహుమతులను అందజేయడం జరిగింది. తదుపరి పిల్లలతో బాలలతో ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ రవినాయక్, వైస్ ప్రిన్సిపాల్ తిప్పేస్వామి, ఉపాధ్యా యులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ సమితి కౌన్సిలర్ శివలత, ఔట్‌రీచ్ వర్కర్ ప్రసన్న, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# 26న కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నా



జీపుజాత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 26న కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మున్సిపల్ కార్పోరేషన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సర్కిల్‌లో జీపు జాత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియు నగర కార్యదర్శిలు వెంకటనారాయణ ముత్తుజలు మాట్లాడుతూ. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మూడోసారి అదికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏదైతే కార్మిక రైతు నల్ల చట్టాలను లేబర్ కాలనీ ఏదైతే అమలు చేయాలని చూసిందో వాటిని పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది, వాటిని తక్షణం అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని, లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఏటిఎం నాగరాజు, నాగభూషణం, మున్సిపల్ వర్కర్స్ భరత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఎన్టీఆర్ శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా నాయకులు బిహెచ్ రాయుడు, మున్సిపల్ ఇంజినీర్, హెల్త్ సెక్షన్ నాయకులు సెక్షన్ నగర అధ్యక్షుడు ఓబుళపతి, కోశాధికారి పోతులయ్య, ఎర్రిస్వామి, తిరుమలేసు, నాగేంద్ర, పుల్లన్న, నల్లప్ప, కమల్‌కుమార్, ఆటో యూనియన్ నాయకుడు అజం బాషా, అంబులెన్స్ యూనియన్ నాయకులు జిలాన్‌బాషా పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ఉద్యమాలు

అనంతపురం, నవంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో



సి.జాఫర్

సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు సిపిఐ ఇతర వామపక్ష పార్టీలు కలిసి ఉద్యమ కార్యచరణ రూపొందించుకుంటున్నామని, జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, ప్రధాని మోదీకి లొంగిపోయి, అదానితో లాలూచిపడి ప్రజలపై భారం వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పటికే 6,072 కోట్లు వసూలు చేసేందుకు చార్జీలు పెంచి డిసెంబర్ నెల నుంచి వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్దమవుతోందన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిపాదనలతో 11,820 కోట్ల రపాయలు ప్రజలపై భారం మోపడానికి పూనుకుంటున్నారన్నారు. ప్రజా సంఘాలు, వరక్త, వాణిజ్య సంఘాలు అభ్యంతరాలు తెలియజేసినప్పటికీ విద్యుత్ చార్జీలు పెంచడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సబ్సిడిలు ఇచ్చి విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.

# మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు



న్యాయ సదస్సులో మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశానికి డిఎల్ఎస్ఎ సెక్రెటరీ, జిల్లా జడ్జ్ శివప్రసాద్, న్యాయవాదులు పద్మజ, హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శివప్రసాద్, న్యాయవాదులు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలు, లైంగిక వేధింపులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల్లో చట్టాలు కల్పిస్తున్న రక్షణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవస్థల గురించి తెలియజేశారు. ప్రభుత్వ, ప్రవేట్ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల చూపుతున్న లింగవివక్ష నివారణకు చట్టపరిధిలో తీసుకోవాల్సి చర్యల గురించి వివరించారు. గృహ హింస నిరోధక చట్టాల గురించి, సమన్యాయం, సమాన అవకాశాలు, సమాన వేతనం మెదలగు చట్టాల గురించి మహిళలకు పూర్తి అవగాహన కల్పి ంచారు. పేదలు అర్హులైన వారికి న్యాయ సేవాధికార సమితి బాసటగా నిలుస్తుందన్నారు. గ్రామాల్లో మహిళలను చైతన్యపరచడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన లక్ష్మీదేవి, మేరి, పోలేరమ్మ, అన్నపూర్ణమ్మ, లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమలత, ఎంపిడిఓ లక్ష్మినరసింహ, డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ, ఈఓఆర్డీ కామాక్షి శైలజారాణి, ఎంఈఓ రామాంజినేయులు, ఏపిఎం పద్మావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లావణ్య, ఏపిఓ సుజాత, మహిళలు పాల్గొన్నారు.

# మహాధర్నా విజయవంతం చేద్దాం..!



జీపు జాతర కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఆత్మకూరు నవంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ వద్ద ఈ నెల 26వ తేదిన సిఐటియు ఆధ్వర్యంలో జరిగే మహాదర్నాను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జీపు జాతర కార్యక్రమం సిఐటియు నాయకులు మాట్లాడుతూ నవంబర్ 26వ తేది కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది ప్రభుత్వం డిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీను అమలు చేయలేదని విమర్శించారు. గత పదిఏళ్ల కాలంలో నరేంద్రమోడి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ,14,65 లక్షల కోట్లు మాఫీ చేశారని, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగానికి ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జయమ్మ, వెంకటమ్మ, పుల్లన్న, శీనా, వలీ, సువర్ణమ్మ, అంగన్‌వాడీ టీచర్లు విజయ, సంగమ్మ, నాగరత్నమ్మ, నూర్జహాన్, కృష్ణకుమారి, లక్ష్మిదేవి, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం 1945 శ్రీసాయిబాబా జాతీయోన్నత పాఠశాల, 1969లో శ్రీసాయిబాబా జూనియర్ కళాశాల, 1981లో శ్రీసాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాల, 2002లో శ్రీ సాయిబాబా పిజి కళాశాలలు ప్రారంభించబడ్డాయి. 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగాన్ని పురస్కరించుకుని ఆయా విద్యా సంస్థల పూర్వ విద్యార్థుల సమ్మేళనమును భారీ స్థాయిలో మెగా ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు కార్యదక్షులు పరుచూరు రమేష్‌బాబు, కార్యదర్శి సుంకు వేణుగోపాల్‌లు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# తప్పిపోయిన బాలికను గంటలోపు అప్పగించిన అనంతపురం రూరల్ పోలీసులు



తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

అనంతపురం రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రఫీ, అక్బర్ బీ దంపతులు కుటుంబం సహా అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడుకు రెండ్రోజుల కిందట వచ్చారు. అక్కడ ఓ వేడుకలో పాల్గొని అనంతపురంలోని ఇంద్రజిత్ గుప్తా కాలనీ (మబ్బు కొట్టాల) లో ఉంటున్న బంధువులు ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం రఫీ, అక్బర్ బీ కూతురు షేక్ హీనా (8 సం.లు ఇంట్లో నుండీ చెప్పా పెట్టకుండా వెళ్లిపోయింది. ఈ విషయం గమనించి తల్లిదండ్రులు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాలతో అనంత పురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్, ఎస్సై కె.రాంబాబుల ఆధ్వర్యంలో పోలీ సులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చిన్నారి కోసం గాలింపు చర్యలు చేప ట్టారు. ఫిర్యాదు అందిన గంటలోపు ఈ బృందాలు షేక్ హీనా ను స్థానిక లక్ష్మీనగర్ ఉర్దూ స్కూలు వద్ద వెదికి పట్టుకున్నారు. రఫీ, అక్బర్ బీ దంప తులకు అమ్మాయిని సి.ఐ, ఎస్సైలు అప్పగించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారిని ట్రేస్ చేయడంలో శ్రమించిన సి.ఐ శేఖర్, ఎస్సై రాం బాబుల బృందాలతో పాటు కానిస్టేబుల్ పాండవను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కార్యకర్తలకు ఆసరా సభ్యత్వం

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణ మూర్తి



టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

కార్యకర్తలకు ఆసరా తెలుగుదేశం పార్టీ సభ్యత్వమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి గ్రామ సర్పంచు డేగలలలితమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, టిడిపి అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, 5 లక్షల ప్రమాద బీమా, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చుల కొరకు 10వేలు ఇవ్వనున్నట్లు, విద్య, వైద్య, ఉపాధిలో సాయం అందించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు డేగల శ్రీనివాసులు, డేగల శివయ్య, మల్లికార్జున, ఓబయ్య, వడ్డే రామాంజినేయులు, కురువ ఓబుళపతి, కురువ ఓబుళేసు, గంగాధర, బండి ఎరిస్వామి, దండు ఈశ్వరయ్య, కమ్మర నారాయణస్వామి, బ్రహ్మయ్య, నాగభూషనాచారి, బాలబ్రహ్మం, శ్రీనివాసాచారి, బెస్తసూర్య నారాయణ, హెమంత్ శ్రీరాములు, రామ్మూర్తి, కె.నారాయణస్వామి, కె.ఆంజినేయులు, ఎ.శేఖర్, తోటా ఓబుళపతి, రమేష్, బాలరాజు, దండు సూర్యనారాయణ, డేగల కిరణ్, కోయగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభం

- రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు ఎంపిడిఓ భూమి పూజ



రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, నవంబర్ 20 ప్రభాతవార్త

పామిడి నగర పంచాయితీ నుంచి గ్రామ పంచాయితీగా రూపుదిద్దుకున్న నేపథ్యంలో ఇక్కడ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభమయ్యాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు బుధవారం ఎంపిడిఓ తేజోష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ.. వలసలను నివారించి కూలీలకు ఉపాధి పనులను కల్పించి ఆదుకోవాలన్నదే గ్రామీణ ఉపాధిహామీ పథకం లక్ష్యం అన్నారు. అందరికీ ఉపాధి పనులు కల్పించటం జరుగుతుందని తెలియజేస్తూ గ్రామ పంచాయితీలో ఎవరైనా ఉపాధి పనులకు రావాలనుకునే వారు జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని జాబ్‌కార్డు ఉన్నవారు యాక్టివేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డుమాజీ ఛైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, నగర పంచాయితీ మాజీ ఛైర్మన్ గౌసుపీర, మాజీ ఎంపిటిసి సభ్యులు జింకల సంజీవ, టిడిపి మాజీ కన్వీనర్ బొమ్మామోహన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, నాయకులు, కరూరు శివశంకర్, మహబూబ్‌బాషా, అప్పన్న కుమార్, పత్రా శ్రీనివాసులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# నా భూమికి రక్షణ కల్పించండి

అనంతపురం కల్చరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

40 ఏళ్లుగా సాగులో ఉన్న తమ భూమి వదిలి పెట్టాలని కొందరు టిడిపి నేతలు బెదిరిస్తున్నారంటూ గార్లదిన్నె మండలం అంకంపేట గ్రామానికి చెందిన రైతు గోపాల్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. అంకంపేటగ్రామంలోని సర్వే నెంబర్ 3-3లో సర్వే నెంబర్‌లో ఉన్న భూమి సర్వే నెంబర్ 8లో ఉందంటూ చెబుతున్నారని తెలిపారు. తాము సాగులో ఉన్న ఎకరం తొమ్మిది సెంట్ల భూమి వదిలి పెట్టాలని టిడిపి నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. భూ సర్వే కారణంగా జరిగిన తప్పిదాలను పరిష్కరించి, బెదిరింపులకు పాల్పడుతున్న వారి నుంచి రక్షణ కల్పించాలని రెవెన్యూ శాఖ అధికారులను, పోలీసు అధికారులను రైతు అంకంపేట గోపాల్‌రెడ్డి కోరారు.



వివరాలను వెల్లడిస్తున్న రైతు గోపాల్‌రెడ్డి

# శివపురం పెద్దమ్మగుడి వద్ద ఘర్షణ

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద బుధవారం ఆలయ కార్యనిర్వహన అధికారి కమిషనర్ ఆదేశాల మేరకు వచ్చిన సందర్భంగా ఇరు వర్గాలు ఘర్షణకు దిగి, ఈఓపై అసభ్య పదజాలం ఉపయోగించి దూషించినట్లు ఈఓ శోభారాణి శింగనమల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

# ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు మానుకోండి



మాట్లాడుతున్న ఆపాస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే మరింత ఒత్తిడికి గురిచేసే విధంగా ప్రభుత్వం, అధికారులు తీసుకుంటున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపాస్) రాష్ట్ర అధ్యక్షులు శవన్న, బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు (బుధవారం) అనంతపురంలోని ఆపాస్ కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గాల సమావేశంలో యాస్ బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే రకరకాల యాప్‌లు, ఎఫ్ఎల్ఎన్, లీడర్షిప్ ట్రైనింగ్‌లు, అప్పార్ నంబర్ జనరేషన్ ఇంకా రకరకాల బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని, 117 జివోతో కూడా ఉపాధ్యాయులపై విపరీతమైన పనిభారం ఉందని, ఇదంతా కాకుండా మరల పాఠశాలలో పని సమయం మరో గంట అనగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించడం వలన ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇలాంటి అనుకూల విధానాలను మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు పొందిన డాక్టర్ రంగనాథం కామర్స్ లెక్చరర్ ప్రభుత్వ కాలేజ్ (ఏబిఆర్ఎస్ఎం జనరల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్‌కి రాష్ట్ర అధ్యక్షులు సవన్న బాలాజీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిసురేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, పిఎస్‌వి.నాయుడు, గోపీచంద్, సీనియర్ నాయకులు భాస్కరయ్య, సత్యసాయి జిల్లా కార్యదర్శి రమేష్ వెంకటేష్, ఉపాధ్యాయులు జైపాల్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, శంకరయ్య, హరికృష్ణ, కృపావతి, విజయ్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

# చినిగిన చొక్కా అయినా ధరించు మంచి పుస్తకాన్ని కొనుక్కో



బహుమతులను అందజేస్తున్న అధికారులు

బుక్కరాయసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త

విద్యార్థులు చినిగిన చొక్కా అయినా ధరించు మంచి పుస్తకం కొనుక్కో అని గ్రంథాలయశాఖ అధికారి విజయభాస్కర్ అన్నారు. బుదవారం ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు, ఈ సమావేశానికి వారితోపాటు ప్రిన్సిపాల్ అర్జున్ నాయక్, రామరత్నం రిటైయిడ్ టీచ్చర్, సత్యనారాయణ రిటైయిడ్ గ్రంథాలయ శాఖ అదికారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్ల డుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 తేదివరకు ఘనంగ జరుపుకోవడం జరిగిందన్నారు. ముగింపు సమావేశంలో పలువురు మాట్లడుతూ సెల్ విలువ సెల్ కున్నది పుస్తక విలువ ఎప్పటికీ తగ్గదు సెల్‌ను ఎంత అవ సరమో అంత మాత్రమే వినియోగించుకోవాలి, పుస్తక పఠనాన్ని అలవచ్చుకొని మీ చక్కటి భవిష్యత్తును దిద్దుకోవాల్సిందిగా విద్యార్థుల కోరారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# మండలంలో స్వర్ణ పంచాయితీ సర్వే ఇంటీ పన్నులు వంద శాతం చేయాలి




పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా అధికారి

అనంతపురం రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలో ఇంటీ పన్నులు, అదే విధంగా స్వర్ణ పంచాయితీ సర్వే వంద శాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడు పంచాయితీ కార్యదర్శులకు తెలియజేశారు. జిల్లా పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయితీ కార్యదర్శులకు స్వర్ణ పంచాయితీ వెబ్సైట్‌లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రోఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటీ పన్నులు, స్వర్ణ పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటీ తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డియల్‌పిఓ సుమన జయంతి, ఈఓఆర్‌డీ వెంకటనాయుడు, పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు, హిదయతుల్లా, మహమ్మద్ రఫీ, ప్రవీణ్‌బాబు, శ్రీధర్, బాబాఫకృద్దీన్, గోవిందరాజులు, హైమవతి, రాజేశ్వరి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ తాగునీరు అందిస్తాం

- సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్‌బాబు

అనంతపురం రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



ఇటుకలపల్లిలో పైపులైన్ పనులు చేయించిన సర్పంచ్ భాస్కర్‌రెడ్డి

అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తామని సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు. గ్రామంలో పైపులైన్ పునులను సర్పంచ్ భాస్కర్‌రెడ్డి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని ప్రజలు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం మా దృష్టికి రావడంతో పంచాయితీలోని ప్రజలు ఎవరు తాగునీటితో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని పంచాయితీలో నూతన పైపులైన్ పనులు చేయించి ప్రజలకు తాగునీరు అందించడం జరిగిందన్నారు. పంచాయితీలోని డ్రైనేజీ కాలువ ఎప్పటికీ అప్పుడు కార్మికులతో శుభ్రం చేయింతు కాలువలపై బ్లీసింగ్ పౌడర్ వేయడంతో పాటు వీధులలో ఫాగింగ్ చేయించి ప్రజలు ఆనారోగ్యం భారినపడ కుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.

**CHANGE OF NAME**

I, Subramanyeswarireddy borabanda (Old name) S/o Anjaneyulu Borabanda H.No. 2-66 Kotanka village, Anantapur district. Changing my name from Subramanyeswarireddy Borabanda (Old Name) to **Subramanyeswarireddy Bodibanda** (New Name). Hence forth I am being called as Subramanyeswarireddy Bodibanda for all purposes.

